క్లుప్తంగా

రామడుగు ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల



ధర్పల్లి: మండలంలోని రామడుగు ప్రాజెక్టులో చేప పిల్లలను తహసీల్దార్ మాలతి గంగపుత్రులతో కలిసి శుక్రవారం విడుదల చేశారు. ప్రభుత్వం ద్వారా వంద శాతం సబ్సిడీపై చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఆర్ఐ రవి, గంగపుత్ర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



ఇందల్వాయి: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు బీజేపీ చేరారు. గ్రామంలో వారికి శుక్రవారం పార్టీ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్ బీజేపీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు నాయిడి రాజన్న, ప్రదీప్ రెడ్డి, శ్రావణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

డీజేలకు అనుమతి లేదు



ఖలీల్‌వాడి: ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున పట్టణంలో పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, ఇతర కార్యక్రమాలలో డీజేలకు అనుమతి లేదని, ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ నరహరి హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని పట్టణ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన డీజే యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఎవరైనా డీజేలు పెట్టినట్టయితే వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా వాటిని చట్ట ప్రకారం సీజ్ చేసి కోర్టులో ఉంచుతామన్నారు. పలువురు డీజే యజమానులను స్థానిక తహసీల్దారుల ఎదుట బైండోవర్ చేశారు. ఎస్సైలు అశోక్, ప్రవీణ్ కుమార్, సంజీవ్‌లు పాల్గొన్నారు.

కల్తీకల్లుపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న కల్తీకల్లుపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అర్బన్ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ పేర్కొన్నారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్సైజ్ అధికారులు కల్లు వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు జఫర్, షకీల్, శ్యామ్, మల్లేశ్, అరుణ్ పాల్గొన్నారు.

కష్టపడిన వారిని విస్మరించడం సరికాదు



నిజామాబాద్‌నాగారం: ఉద్యమంలో కష్టపడి పని చేసిన వారిని విస్మరించడం సరికాదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏఎస్ పోశెట్టి పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పెట్టిన తర్వాత పదేళ్లకు వచ్చిన గణేశ్‌గుప్తాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి, పునాదులు వేసిన మాకు కేసీఆర్ అన్యాయం చేశాడన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదె ప్రవీణ్ మాట్లాడుతూ ఇప్పటికైనా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులని గుర్తించాలన్నారు. తెలంగాణ ఉద్యమానికి తల్లి నిజామాబాద్ అన్నారు. కార్యక్రమంలో ఈర్ల శేఖర్ పాల్గొన్నారు.

రచయితలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి



నిజామాబాద్ నాగారం/ నిజామాబాద్‌సిటీ: రాష్ట్రంలో అనేక మంది రచయితలు రెయింబవళ్లు సమాజం కోసం రచనలు చేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి ప్రోత్సాహకాలు అందించాలని తెరవే అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. వినాయక్‌నగర్‌లోని తెరవే సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. అనేక మంది రచయితలు అనేక రచనలు చేసి, డబ్బులు లేక ముద్రించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రచయితలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. సంఘ ప్రతినిధులు వేముల శేఖర్, సంజయ్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన.. హోమాలు

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరోరోజు శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద భక్తులు కుంకుమార్చనలు, మహా చండీ హోమాలు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కరెన్సీ నోట్లతో అమ్మవారిని అలంకరించారు. రూ. 20, 50, 100, 500 నోట్లతో సుమారు రూ. 4లక్షల 50వేల నగదును అమ్మవారికి అలంకరించారు.



న్యాయవనంలోని దుర్గామాత మండపం వద్ద కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



కోటగల్లిలో కొలువుదీరిన అమ్మవారు



ధర్పల్లిలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ గోపి..



వినాయక్‌నగర్ కాళికాదేవి ఆలయంలో యజ్ఞం చేస్తున్న భక్తులు..



శ్రీనగర్‌కాలనీలో..



శ్రీనగర్ కాలనీలో సరస్వతిమాత రూపంలో దర్శనమిస్తున్న దుర్గామాత



పాంగ్రా ఈస్ట్ బ్యాంక్‌కాలనీలో..



నగరంలోని సీతారాంనగర్‌కాలనీలో..



వినాయక్‌నగర్ ఏడుపాయల దుర్గామాత ఆలయంలో..



కిసాన్‌గంజ్ కన్యకాపరమేశ్వరి ఆలయంలో కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ



పడకల్‌లో భక్తులకు అన్నదానం



ఆర్మూర్‌లో అమ్మవార్ల వేషధారణలో చిన్నారులు

ఘనంగా బతుకమ్మ సంబురాలు



కొలిప్యాక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



దుర్గామాత బతుకమ్మతో మంచాల శంకరయ్య ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో శుక్రవారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చారు. ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేసి, మహిళలు, యువతులు నృత్యాలు చేస్తూ బతుకమ్మ ఆడారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

ఖలీల్‌వాడి: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళ డాక్టర్లు, సిబ్బంది బతుకమ్మ పండుగ నిర్వహించారు. జీజీహెచ్‌లో బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేశారు. అనంతరం బతుకమ్మను నిమజ్జనం చేశారు. జీజీహెచ్ సూపరిండెంట్ ప్రతిమరాజ్, ఏడీ సంతోష్, తదితరులు ఉన్నారు.



జిల్లా కేంద్ర ఆస్పత్రిలో..

మహాలక్ష్మి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



పాల్దా గ్రామంలోని మహాలక్ష్మీఅమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్



సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో..

బోర్గాం(పి) గ్రామంలో..

నిజామాబాద్ రూరల్: మండలంలోని పాల్దా గ్రామంలోని మహాలక్ష్మీ అమ్మవారికి శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయకమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలుకగా, అమ్మవారికి ఆయన పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం పాల్దా వీడీసీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచులు సుప్రియ, లక్ష్మణ్ రావు, నవీన్, అనుష ప్రేమ్‌దాస్, సుమలత గోపాల్‌రెడ్డి, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని బోర్గాం(పి) గ్రామంలోగల శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో దుర్గామాత మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు శ్రీనివాస్, మధుకర్ రావు, నుడా డైరెక్టర్లు చంద్రశేఖర్‌రెడ్డి, గోర్కంటి లింగన్న, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అభిలాష్, నర్సారెడ్డి, మోహన్ నాయక్, పల్లె శ్రీను, దాస్, తదితరులు ఉన్నారు.

నష్టపరిహారం అందించాలి



ఖలీల్‌వాడి: జట్టింగ్ మిషన్‌పై పనిచేస్తున్న అంజయ్య అనే కాంట్రాక్ట్ కార్మికుడు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంతో బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు చంద్ర సింహ, కార్యదర్శి భూపతి, సీఐటీయు నగర కో కన్వీనర్ కృష్ణ శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,900	వెండి (కిలో)	76,500
22 క్యారెట్స్	57,997	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	25	50	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	25	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	60	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

సంక్షిప్తం

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిరికొండ: సిరికొండ సొసైటీ పరిధిలోని కొండూర్ గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో వెంకటేష్ ప్రారంభించారు. ఉప తహసీల్దార్ ప్రవీణ్, సొసైటీ సీఈవో మహ్మద్ అలీ, సిబ్బంది రాజారెడ్డి, నీలేష్, గౌతమ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జెడ్పీటీసీ



సిరికొండ: వేల్పూర్‌లో రాష్ట్ర మంత్రి ప్రశాంత్‌రెడ్డిని సిరికొండ జెడ్పీటీసీ మాన్‌సింగ్‌నాయక్ శుక్రవారం కలిశారు. మంత్రి తల్లి మంజుల ఇటీవల మృతి చెందగా, ఆమె మృతి పట్ల జెడ్పీటీసీ సంతాపం వ్యక్తం చేశారు. మంజుల చిత్ర పటానికి నివాళులర్పించారు. నాయకులు గౌస్, రాజు ఉన్నారు.

కార్మికుడు అంజయ్యకు నివాళి

ఖలీల్‌వాడి: నగర మున్సిపల్ కార్పొరేషన్‌లో జట్టింగ్ మిషన్‌పై పని చేసిన మున్సిపల్ కార్మికుడు అంజయ్య ప్రమాదవశాత్తు మృతిచెందాడు. దీంతో శుక్రవారం మృతదేహానికి మల్యాల గోవర్ధన్, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు భూపతి నివాళులు అర్పించారు. కార్మిక నాయకులు గోవర్ధన్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం, ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. గాయపడి వైద్య చికిత్స పొందుతున్న గంగరాజు కుటుంబానికి రూ.2లక్షల నష్టపరిహారం చెల్లించి, మెరుగైన వైద్యం అందించలన్నారు. నాయకులు భూపతి, నవీన్, అశోక్, ఆశాబాయి పాల్గొన్నారు.

రూరల్ నియోజకవర్గాన్ని ఎస్టీ రిజర్వ్‌డ్‌గా ప్రకటించాలి



ఇందల్వాయి: ఎస్టీ జనాభా అధికంగా ఉన్న నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని ఎస్టీ రిజర్వ్‌డ్‌గా ప్రకటించాలని ఎన్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవితండాకి చెందిన శివరాం మారాజ్ డిమాండ్ చేశారు. రామ్‌రావ్ మారాజ్ ట్రస్ట్ ద్వారా తండాలోని జగదాంబ ఆలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటుకు శుక్రవారం ఆయన రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో గిరిజన పెద్దలు, ఎన్‌సీపీ కార్యకర్తలు ఉన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: కాలూరులో నివాసం ఉండే నిరుపేదరాలైన పద్మకు శుక్రవారం వైద్య చికిత్స కోసం నగరంలోని శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి ఆధ్వర్యంలో రూ.6 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సమితి అధ్యక్షుడు వంగల రమణాచారి, కోశాధికారి భూషణ్ చారి, లక్ష్మణ్, రవీందర్, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నియామకం



డిచ్‌పల్లి: మండలానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఓబీసీ అధ్యక్షుడు రాజా నరేందర్‌గౌడ్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు, సహకరించిన నాయకులు భూపతిరెడ్డి, నగేష్‌రెడ్డి, అరికెల నర్సారెడ్డి, శేఖర్‌గౌడ్, అమృతాపూర్ గంగాధర్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేపీకి విద్యాసాగర్ రాజీనామా

డిచ్‌పల్లి: బీజేపీ సీనియర్ నాయకుడు ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్ శుక్రవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో ఇమడలేక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో ఆయన కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



డిచ్‌పల్లి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. 9ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలను దోచుకున్నారని విమర్శించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 9 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమన్నారు. రాహుల్‌గాంధీని విమర్శించే అర్హత ఎమ్మెల్సీ కవితకు లేదన్నారు. నాయకులు అన్నె సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఈడ్పుగంటి సుబ్బారావు, డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, ధర్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడిని ఖండిస్తున్నాం

ఖలీల్‌వాడి: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తున్నామని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు నగరంలో శుక్రవారం వారు ఇజ్రాయెల్ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, నాయకులు సాయగౌడ్, మురళి, గంగమల్లు, సంధ్యారాణి, గణేష్, అషుర్, కిషన్, గంగారాం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ ఆఫీసు ఎదుట ధర్నా



ఖలీల్‌వాడి: పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట శుక్రవారం రాత్రి నగరంలోని చంద్రనగర్, గాయత్రి నగర్ కాలనీకి చెందిన భవాని భక్తులు, మహిళలు ధర్నా నిర్వహించారు. చంద్రనగర్, గాయత్రీనగర్ కాలనీవాసులు భవాని మాత పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజేలను ఉపయోగించారు. పోలీసులు డీజేలకు అనుమతించ లేదు. దీంతో పల్లకీ సేవా నిర్వహించ లేకపోవడంతో సీపీ కార్యాలయానికి తరలివచ్చి బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఒకటో టౌన్ ఎస్సై విజయ్ బాబు అక్కడి చేరడంతో భక్తులు, మహిళలు ఆయనతో వాగ్వాదం చేశారు. ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా డీజేలతో బతుకమ్మ ఆడారని, అప్పుడు ఎందుకు డీజేలను బంద్ చేయించలేదని ప్రశ్నించారు. ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రెండు బాక్స్‌లకు అనుమతి ఇస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	భగవంత్ కేసరి(తెలుగు)-10.25,1.20, 4.15,7.20,10.30
స్క్రీన్-2	లియో(తెలుగు)-10.05,4.25, 10.40 టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-1.05 7.30 : లియో(తెలుగు)-1.15,7.40
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)- 9.55, 4.20,10.45 : లియో(తెలుగు)-1.15,7.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	లియో(తెలుగు)-11.55,3.20,6.45, 10.10
స్క్రీన్-2	భగవంత్ కేసరి(తెలుగు) - 12.25,3.35,7.00,10.25
స్క్రీన్-3	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)-11.10,6.10 భగవంత్ కేసరి(తెలుగు)-2.45 యారియన్-2(హిందీ)-9.45
స్క్రీన్-4	యారియన్-2(హిందీ)-3.25 గణపతి(హిందీ)-6.35 లియో(తెలుగు)-9.30
దేవి	టైగర్ నాగేశ్వర్‌రావు(తెలుగు)
నటరాజ్	గణపతి(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	లియో(తెలుగు)